# "రసమున కెట్లుకల్గె రుచి"

భీమసేనరావుగారు మాధ్వబ్రాహ్మణులు ఆయన బెజవాడలో తహసిల్దారుగా ఉండగా భీమాచారిఅనే మాధ్వపు వంటవాడు ఆయన వద్ద పనిచేస్తుండేవాడు మాధ్వులలో సాధారణంగా రసముకు (చారుకు) వంటకాలన్నిటిలో ఎక్కువ ప్రాముఖ్యము వారికీ పీడున్నా లేకపోయినా చారుంటే చాలును లేకపోతే ముద్దదిగదు

భీమాచారి ఎంతబాగా ఎంత రుచిగా చారుచేసినా పంతులుగారికి తృప్తిఉండేదికాదు

"ఏమిటి భీమాచారి! చారు ఎంతో బాగాచేస్తావని నిన్నుపెట్టుకుంటే నువ్వుకూడా ఇలాగు చేస్తే ఎట్లానోయి? ఇంతకంటే బాగా చేస్తే నీకు పదిరూపాయలు ప్రమోషను" అనేవాడు

ఇంతకంటె బాగా చెయ్యలేనని భీమాచారి మనవిచేశాడు పంతులుగారు చాటుచాటుగా తన బంధువులతో సంప్రదించాడు- ఎవరైనా మరొక మంచివంటవానిని పంప

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

**ఆర్. శాంత**

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

మని చివరికి వామనరావనే ఒక వంటవాడు పంతులుగారి వద్దకు వచ్చాడు

పంతులుగారు వామనరావుతో అన్నారు

"అబ్బాయి! ఏవంటకం ఎలాగున్నా నాకుపర్వాలేదు కాని చారుమాత్రం చాలా పసందుగా ఉండాలి"

"ఆ సందేహము మీకు అక్కర్లేదు నా చారుపాకము నలభీమపాకమే! ఐతే ఇంకొక్కమనవి తమరు జీతం పాతవంటవానికి ఇచ్చినంతే ఇవ్వవచ్చును కాని మీకు నచ్చేవిధంగా చారు తయారు చెయ్యవలెనంటే పదిరూపాయల సామాను నెలకు ఎక్కువవుతుంది ఈ పదిరూపాయలు నాకోసం మాత్రం కాదు చారు బాగా చెయ్యడానికే అనుకోండి"

"చారు బాగుండాలేకాని ఏధన పదిరూపాయలు ఒక లెక్కటోయి" అన్నారు పంతులుగారు

ఈవామనరావు చాలా హోటళ్ళలో బాగా నిగ్గుతేరిన వంటవాడు ఆరోజు చారు రుచిచూసిన పంతులుగారికి జిహ్వ లేచివచ్చినట్లయింది

"వామనరావు! ఏంచారుచేశావోయి! ఇటువంటి చారు నా జన్మలో రుచిచూచిఎరగను" అని మెచ్చుకున్నారు పంతులుగారు

రోజుకు రోజు పంతులుగారికి రసానుభూతి ఎక్కువవుతూ వచ్చింది కాని పదిరూపాయలు నెలనెలకు ఒక్కచారుకోసం ఖర్చవటము ఆయనకు చాలా కష్టముగానే తోచింది

ఒకరోజున భీమాచారి పంతులుగారికి తారసపడ్డాడు "ఏం భీమా



76

# గోపీ చేసిన ఉపాయం

గోపీ ఒకసారి చుట్టాల యింటికి వెళ్లాడు. అక్కడి నుంచి ఒకనాడు సైకిల్ మీద పొరుగూరికి బయలుదేరాడు. ఆ ప్రాంతం అంతా అతనికి కొత్త. కొంతదూరం వెళ్ళిన తరువాత, నాలుగు దారులు కలిసే కూడలి స్థలం వచ్చింది. అతనికి ఏదారి వెంట వెళ్లాలో తెలియలేదు. ఏదారి వెంట వెళ్తే ఏఊరు వస్తుందో తెలిపే సైన్ పోస్ట్ అక్కడ విరిగి పడిపోయి ఉన్నది.

కొంతసేపు ఆలోచించిన తరువాత ఒక ఉపాయం చేసి ఆ పడిపోయిన సైన్ పోస్ట్ సహాయంతోనే గోపీ తానే దారిన వెళ్లాలో కనుక్కోగలిగాడు. సైకిలు ఎక్కి హాయిగా ఈలవేసుకుంటూ వెళ్ళిపోయినాడు.

గోపీ ఏం చేసి ఉంటాడు? పడిపోయిన సైన్ పోస్ట్ వలన అతనికి దారి ఎలా తెలిసింది? మీరయితే కనుక్కోగలరా?

గోపీ ఏంచేసి ఉంటాడో తెలియకపోతే కొంచెం ఆగండి. తానేం చేశాడో గోపీయే వచ్చేవారం చెప్తాడు.

---

చారీ! బాగున్నావా? చారు మును పటికంటె బాగా పెట్టున్నావా? మాయింట్లో వామనరావనే వంట వాడు వచ్చాడు. ఏంచారు పెడుతున్నాడయ్యా! చాలా కాలంబట్టి మాఇంట్లో పనిచేశావుకాబట్టి చెబుతున్నాను. వాడలా అంత బాగా చేస్తున్నాడో కనుక్కోరాదూ? అలా చేశావా మళ్ళీ నిన్నే పెట్టుకుంటాను." అన్నారు.

భీమాచారి, నెమ్మదిగా ఆవిధానకు కనిపెట్టేశాడు.

ఒకరోజు వామనరావు సెలవు మీద వెళ్లాడు. భీమాచారి పంతులుగారి వద్దకు వచ్చి "ఈ రోజున నేను చారు పెడతాను. ఇప్పుడు చూడండి" అన్నాడు. "అయితే కొన్ని సువాసనద్రవ్యాలు కొనవలసిఉంది. ఒక్కఅరణాలు ఇప్పించండి" అని పుచ్చుకున్నాడు భీమాచారి.

ఆరోజు భీమాచారి చేసినచారు రుచిచూసి పంతులుగారి ఆనందం ఇంతాఅంతా కాదు.

"ఓహో భీమాచారీ! ఏంచారు చేశావయ్యా! ఇంకొంచెం!" అని గిన్నెడు చారు తాగేశారు పంతులుగారు.

కాస్త విశ్రాంతి తీసుకొన్న తరువాత భీమాచారిని పంతులుగారు అడిగారు. ఎలా అంత బాగా చారు చెయ్యగల్గావని.

"ఈ రోజునుంచి వామనరావు బదులు మళ్ళీ నీవువచ్చి ప్రవేశించవచ్చు"నని పంతులుగారు హుకుం జారీచేశారు.

"ఏమో బాబూ! మీరు వామనరావుని తీసేస్తే తీసేశారు లేకపోతేలేదు కాని ఒక సంగతి మాత్రం చేయాలి. మీరు ఇన్నాళ్లు వామనరావుగారి చారు తాగేరు కాబట్టి నాలిక కాల్చుకోవాలి" అన్నాడు భీమాచారి.

"అదేమిటోయి! ఏమయింది?"

"మీకిన్నాళ్లూ పెట్టినది ఏమి చారనుకున్నారు? అది రొయ్యల చారు. ప్రతిరోజూ రొయ్యలు బజారునుంచి తీసికొనివచ్చి చారులో ఉడకపెడుతున్నాడు. అందుచేత చారుకు ఆరుచి."

పంతులుగారు మళ్లీ ఎప్పుడూ చారురుచికోసం ప్రాకులాడలేదని వేరేచెప్పాలా?

★